టీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కన్నుమూత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య (64) హైదరాబాద్‌లో హఠాన్మరణం చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం ఐదు గంటల సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ను హైదర్‌గూడలోని అపోలో ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. నర్సింహయ్యకు భార్య లక్ష్మి, కుమార్తెలు ఝాన్సీరాణి, అరుణ జ్యోతి, కుమారుడు భగత్ కుమార్ ఉన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో 1956 జనవరి 9న నోముల రాములు, మంగమ్మ దంపతులకు ఆయన జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో 1981లో ఎల్ఎల్బీ, 1983లో ఎంఏ పూర్తి చేసిన నోముల... అనంతర కాలంలో నల్లగొండ, నకిరేకల్ కోర్టుల్లో న్యాయవాదిగా పనిచేశారు. లాయర్‌గా మంచి గుర్తింపు పొందిన ఆయన... సీపీఐ (ఎం) కురువృద్ధుడు నర్రా రాఘవరెడ్డి ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1987 నుంచి 1999 వరకు వరసగా 12 ఏండ్లపాటు నకిరేకల్ ఎంపీపీగా పనిచేశారు. అనంతరం 1999, 2004లో అదే శాసనసభా నియోజకవర్గం నుంచి సీపీఐ (ఎం) తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో పదేండ్లపాటు ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా వ్యవహరించారు. 2009లో భువనగిరి నుంచి ఎంపీగా పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు. అనంతరం 2013లో టీఆర్ఎస్‌లో చేరిన నోముల... 2014లో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పరాజయం చెందారు. 2018 డిసెంబరులో అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో అదే జానారెడ్డిపై నాగార్జున సాగర్ నుంచే విజయం సాధించి, మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నోముల అంత్యక్రియలను ఆయన స్వగ్రామమైన పాలెంలో గురువారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆస్ట్రేలియాలో ఉన్న ఆయన కుమార్తెలు రావాల్సి ఉన్నందున...

నివాళి అర్పిస్తున్న చెరుపల్లి

నార్కెట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రి మార్చురీలో భౌతికకాయాన్ని ఉంచినట్టు వారు వివరించారు.

నోముల మరణంపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన తన జీవితాంతం ప్రజల కోసం పని చేసిన నాయకుడిగా నిలిచిపోతారని తెలిపారు. నోముల మరణం టీఆర్ఎస్‌కు, నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లోని నోముల ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. మంత్రులు జగదీశ్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాసగౌడ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు నోముల మరణంపట్ల సంతాపాన్ని ప్రకటించారు. పీసీసీ చీఫ్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కె.జానారెడ్డి, ఎంపీ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీలు మధుయాష్కీగౌడ్, పొన్నం ప్రభాకర్ తదితరులు సంతాపాన్ని, నోముల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చెరుపల్లి నివాళి..

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంతాపం...

నోముల మరణం పట్ల శాసన మండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, శాసనసభాపక్ష నేతగా నోముల అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆయన అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించటం బాధాకరమని పేర్కొన్నారు. నోముల భౌతికకాయాన్ని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

హాలియాలో పలువురి నివాళి

సాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య(64) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. భౌతికకాయాన్ని మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి హాలియాలోని ఆయన ఇంటికి తరలించారు. మాజీ ఎమ్మెల్యేలు.. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, విప్ కర్నె ప్రభాకర్, జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్, మాజీ ఎమ్మెల్సీ ధీరావత్ భారతీ రాగ్యానాయక్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎస్పీ రంగనాథ్, మాజీ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

కుటుంబం వివరాలు..

నర్సింహయ్యకు భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఝాన్సీ రాణి, అరుణజ్యోతి, కుమారుడు నోముల భగత్‌కుమార్ ఉన్నారు.

3న అంత్యక్రియలు..

మంగళవారం రాత్రి 8గంటల తర్వాత భౌతికకాయాన్ని నార్కెట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించి భద్రపరిచారు. బుధవారం ఉదయం నకిరేకల్‌లోని ఆయన నివాసానికి తీసుకెళ్తారు. అక్కడ ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. ఇతర దేశాల్లో ఉన్న ఆయన కుమార్తెలు రావడానికి ఆలస్యం అవుతున్నందున గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 10గంటలకు సీఎం కేసీఆర్ నకిరేకల్‌కు చేరుకుని నివాళులర్పించనున్నారు. అనంతరం పాలెం వ్యవసాయ క్షేత్రంలో నోముల అంత్యక్రియలు నిర్వహిస్తారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎస్పీ ఏవి రంగనాథ్ అంత్యక్రియల పర్యవేక్షణ చేస్తున్నారు.

కార్పొరేటు కనుసన్నల్లో విత్తనం

కుదేలవుతున్న రైతన్న

- నాసిరకంతో నష్టపోయినా పరిహారం 'జీరో'
- కార్పొరేటు కంపెనీలకే సాయం...రైతులకు మొండిచెయి
- కొత్త వ్యవసాయ చట్టాలతో మరిన్నీ కష్టాలు

(ఫైల్)

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో నేడు వ్యవసాయం కొడిగట్టింది. పరిమితమైన పెట్టుబడులు, పరపతి సౌకర్యం,యాంత్రీకరణతో అష్టకష్టాలు ఎదుర్కొంటున్నది. చివరకు వ్యవసాయానికి ఆయువు పట్టయిన 'విత్తనం' సైతం కార్పొరేట్ల పలుకుబడి ముందు ఢీలాపడుతున్నది. కాపాడాల్సిన ప్రభుత్వాలే కంపెనీలకు సలాం చేస్తుండటంతో రైతుల ఆశలు ఆవిరి అవుతున్నాయి. నూతన వ్యవసాయ చట్టాలు అమలైతే విత్తన సాగు రైతుకు కష్టాలే. కార్పొరేటు కను సన్నల్లోనే విత్తనం అవుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీలతో రైతులు చేసుకున్న ఒప్పందాలు అమలు కావడం లేదు. నాసిరకం, నకిలీరకం విత్తనాలతో రైతులు కుదేలవుతున్నారు. అయినా విత్తన నష్టానికి పరిహారం మాత్రం జీరో. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం కార్పొరేటు కంపెనీలకు నష్టపరిహారం పేరిట వేల కోట్ల రూపాయలు ఇస్తున్నా...రైతులకు మాత్రం మొండిచెయి చూపిస్తున్నాయి. కొత్త వ్యవసాయ చట్టాలతో ఈ ప్రమాదం మరింత పెరిగింది.

పత్తి విత్తన సాగు 50వేల ఎకరాల్లో...

రాష్ట్రంలో పత్తి విత్తన సాగు 50వేల ఎకరాల్లో 25 వేల మంది రైతులు సాగు చేస్తున్నారు. గద్వాల, ఆలంపూర్, కోడంగల్, నారాయణపేటలో ఎక్కువగా పత్తి విత్తనం పండిస్తున్నారు. దీని సాగు కోసం ఎకరాకు రూ 2 లక్షల పెట్టుబడి అవసరం అవుతున్నది. పత్తిన విత్తన రైతుపై ప్రకృతి వైపరీత్యాలు పగబడితే వారికి ఎలాంటి సాయం అందదు. అందుకు విత్తన చట్టాలు లేకపోవటం కూడా కారణం. ఇటీవల కురిసన వర్షాలకు 60 శాతం విత్తన సాగు దెబ్బతిన్నది, విత్తన కంపెనీలుగానీ, ప్రభుత్వంగానీ ఆదుకోలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విధానం ప్రకారం బ్యాంకులు రుణం కూడా ఇవ్వరు. విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించే కంపెనీలు తమ ఆర్గనైజర్ల ద్వారా రైతులతో ఒప్పందాలు చేసుకుంటారు. రైతుకు నష్టం జరిగినా నేరుగా కంపెనీతో మాట్లాడే అవకాశం ఉండదు. కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో వరి విత్తనం దాదాపు 45 నుంచి 50వేల ఎకరాల్లో సాగవుతున్నది. మక్క విత్తనం రాష్ట్రంలో సాగు అవుతున్నది. కావేరి, నూజివీడు, రాశి వంటి కంపెనీలతోపాటు కార్గిల్, బేయర్, సింజెంటా,మైకో కంపెనీలు విత్తన వ్యాపారం చేస్తున్నాయి. విత్తనాలను ప్రాసెసింగ్ చేసి కోట్ల వ్యాపారాలు చేస్తుండగా, రైతుకు నష్టమొస్తే మాత్రమే ఆదుకునే అవకాశమే లేదు.

మంత్రుల మాటకు విలువ లేదు

పత్తిన రైతులు 2015-16వ సంవత్సరంలో బాగా నష్టపోయారు. కంపెనీల సూచనలమేరకు ఎరువులు, పరుగుమందులూ వాడారు. శాస్త్రీయ పద్దతిలో క్రాసింగ్ చేశారు. అయినప్పటికీ పత్తి పంట ఎర్రబారి దెబ్బతిన్నది. దీనిపై రైతులు ఆందోళన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి విచారించింది. కంపెనీ రైతులతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని నివేదిక సమర్పించింది. రైతుల ఆందోళనతో నాటి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో రైతులు, కంపెనీలు, అధికారుల సమక్షంలో పరిహారం ఇవ్వాలనే ఒప్పందం జరిగింది. ఈనాటి వరకు ఆ ఒప్పందం అమలు కాలేదు, రైతులకు పరిహారం అందలేదు. దీంతో కార్పొరేటు కనుసన్నల్లోనే పాలకులు వ్యవహరిస్తు న్నారని తేలింది. మంత్రుల మాటలకు విలువలేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టు వ్యవ'సాయమేది'?

కొత్త వ్యవసాయ చట్టాలతో కాంట్రాక్టు వ్యవసాయం అమలు కాబోతున్నది. దీని ప్రకారం విత్తన రైతుకు ఎలాంటి గ్యారంటీ లేదు. అందులోనూ కార్పొరేటు కంపెనీలు అడుగు పెట్టబోతున్నాయి. ఈ కంపెనీలతో సామాన్య రైతు మాట్లాడగలిగే అవకాశమే ఉండదు. తాము చెప్పినట్టు ఆలుగడ్డ పండించలేదనే నెపంతో కార్పొరేటు కంపెనీలు ఆ రైతులపై కోటి పరిహారం కోరాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కాంట్రాక్టు వ్యవసాయమంటేనే రైతు పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్టేనని రైతు సంఘాలు చెబుతున్నాయి.

ఆహారభద్రతకు ముప్పు

వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయి. డిమాండు ఉన్న పంటల వైపే మొగ్గు చూపుతున్నాయి. దీంతో ఆహారభద్రతకు, పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదం దాపురిస్తున్నది. ఉదాహరణకు కీర దోసకాయకు, టమాటాకు డిమాండు ఉందనుకుంటే దానినే పండించాలని కార్పొరేటు కంపెనీలు ఒప్పందం చేసుకుంటాయి. దీంతో ఆహారపంటలు, పప్పులు, ధాన్యం వంటి పంటల కొరత ఏర్పడుతున్నది. దీనిఫలితంగా ఆహార పంటలను దిగుమతి చేసుకునే అవకాశం వస్తుంది. దీని మూలంగా ధరలు ఆకాశాన్నంటుతాయి. పేద, సామాన్య, మధ్య తరగతి వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే పార్టీ గుర్తు మార్పు : చాడ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఓల్డ్‌మలక్‌పేట 26వ డివిజన్‌లో సీపీఐ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఫాతిమాకు కంకి కొడవలి గుర్తు కాకుండా సుత్తి కొడవలి గుర్తు కేటాయించారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పార్టీ గుర్తు మారిందని పేర్కొన్నారు. తార్నాక 13వ డివిజన్‌లో సీపీఐ అభ్యర్థి గుర్తును పోలింగ్ బూత్ బయట ప్రదర్శించే నమూనా బ్యాలెట్‌లో తప్పుగా ముద్రించారని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట సీపీఐ అభ్యర్థి ఫాతిమాను మలక్‌పేట ఎమ్మెల్యే బలాల ఉపసంహరించుకోవాలని భయభ్రాంతులకు గురిచేశారని వివరించారు. ఇది ఎంఐఎం గూండాగిరికి నిదర్శనమని విమర్శించారు. బలాలాపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంత్రి పువ్వాడ అజయ్‌ను బర్తరఫ్ చేయాలి : నారాయణ

స్థానికేతరులు ఎవరూ జీహెచ్ఎంసీ పరిధిలో ఉండొద్దని ఎన్నికల సంఘం విధించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కూకట్‌పల్లిలోని ఒక పోలింగ్ బూత్‌వద్ద కనిపించారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డబ్బులు పంచుతున్నారో ఏమో తెలియదని పేర్కొన్నారు. కానీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మంత్రి అక్కడ ఉండొచ్చా?అని ప్రశ్నించారు. పోలీసులు విచారణ చేపడతామని అంటున్నారని తెలిపారు. కళ్లముందే కనిపించినా మంత్రిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు భయపడుతున్నారని అడిగారు. మంత్రి పువ్వాడ అజయ్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకుల పార్టీ ఫిరాయింపుల వల్లే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గిందని తెలిపారు.

8న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితా ఈనెల 8న విడుదల కానుంది. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఎస్ పంకజ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ఈనెల ఒకటిన ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈనెల 18న తుది జాబితా ప్రకటించాలని తెలిపారు.

Stampede Capital Limited

CIN NO.: L67120TG1995PLC020170

Regd Office : 402 to 404, 4th, Floor, Saptagiri Towers, Begumpet, above Pantaloons, Hyderabad-500016, Telangana, India. | E-mail ID : cs@stampedecap.com | Website : https://www.stampedecap.com

వీడియో కాన్ఫరెన్స్ (వీసి)/ ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాలు (ఓ.ఎవిఎం) ద్వారా నిర్వహించబడు 25వ వార్షిక సర్వసభ్య సమావేశం కు సంబంధించిన సమాచారం

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖచే జారీచేయబడిన సాధారణ సర్క్యులర్ నం.17/2020 తేది 13 ఏప్రిల్ 2020 మరియు సాధారణ సర్క్యులర్ నం.14/2020 తేది 8 ఏప్రిల్ 2020తో చదవబడే సాధారణ సర్క్యులర్ నం.20/2020 తేది 5 మే 2020 క్రింద రూపొందించిన రూల్స్, కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలననుసరించి, సభ్యుల ఏవిధ భౌతిక హాజరులేకుండా వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా మంగళవారం, డిసెంబర్ 29, 2020న ఉ.09.00గం.లకు స్టాంపెడె క్యాపిటల్ లిమిటెడ్ యొక్క సభ్యుల 25వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును. ...

వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.stapedecap.com పై మరియు స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్ పై www.bseindia.com, www.nseindia.com వద్ద అందుబాటులో ఉంటాయి. ...

info@stampedecap.com ...

ఈ దినపత్రిక సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ పై www.stampedecap.com వద్ద మరియు బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇ వెబ్‌సైట్ పై www.bseindia.com , www.nseindia.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

For and on behalf of Stampede Capital Limited, సం/- అభిషేక్ జైన్ కంపెనీ సెక్రటరీ మెంబర్‌షిప్ నం.ఎ62027

తేది: డిసెంబర్ 2, 2020 ప్రదేశం: హైదరాబాద్

అవేవా సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సిఐఎన్: యు72900టిజి2009ఎఫ్‌టిసి063051

రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నం.488 & 489, 1వ అంతస్తు, సాయి గణేష్ టవర్స్, వైఎస్ఆర్ హిల్స్, శ్రీస్వామి అయ్యప్ప సొసైటీ, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా.

ఫారం నం. ఐఎన్‌సి-26

(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్ 2014 యొక్క రూల్ 30 అనుసరించి)

తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర రాష్ట్రమునకు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మార్పుల కొరకు దినపత్రికల్లో ప్రచురించుటకు ప్రకటన

రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్-500068 సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30(6)(a) విషయంలో

మరియు

అవేవ సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో (సిఐఎన్: యు72900టిజి2009ఎఫ్‌టిసి063051) దీని రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నం.488 & 489, 1వ అంతస్తు, సాయి గణేష్ టవర్స్, వైఎస్ఆర్ హిల్స్, శ్రీస్వామి అయ్యప్ప సొసైటీ, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా.

పిటీషనర్

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం" నుండి "మహారాష్ట్ర రాష్ట్రం"నకు దాని రిజిస్టర్డు ఆఫీసును మార్పుటకు కంపెనీ వీలుగా, బుధవారం 30 సెప్టెంబర్ 2020న నిర్వహించబడిన సభ్యుల వార్షిక సర్వసభ్య సమావేశంలో చేసిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలలో కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క మార్పు ఆమోదం కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కంపెనీ కేంద్ర ప్రభుత్వం(రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్)కు దరఖాస్తును ప్రతిపాదిస్తుంది. ... www.mca.gov.in ... ఫ్లాట్ నం.488 & 489, 1వ అంతస్తు, సాయి గణేష్ టవర్స్, వైఎస్ఆర్ హిల్స్, శ్రీస్వామి అయ్యప్ప సొసైటీ, హైదరాబాద్-500081, తెలంగాణ, ఇండియా.

దరఖాస్తుదారు తరపున AVEVA SOFTWARE INDIA PRIVATE LIMITED సం/- ఫల్గుని శ్రీపాల్ షా, డైరెక్టర్ DIN: 06789598

తేది: 1 డిసెంబర్ 2020 ప్రదేశం: హైదరాబాద్

SoftSol India Limited

Regd. Off: Plot No. 4, Software units layout, Madhapur, Hyderabad - 500 081 Telephone: +91(40)- 42568500, Facsimile: +91 (40) 42568600 Email: cs@softsol.com, Website: www.softsolindia.com

30వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా:

1. కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.4, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, మధాపూర్, హైదరాబాద్-500081, తెలంగాణ వద్ద కంపెనీ యొక్క 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) బుధవారం, 30 డిసెంబర్, 2020న ఉ.10.00గం.కు (ఐఎస్‌టి) ... 2020-2021 తేది.8 సెప్టెంబర్, 2020 ఆధారంగా ... ఆర్5089116 ... తేది.03.09.2020 కూడా అనుసరించి;

2. ఎంసిఏ సర్క్యులర్ తేది.5 మే, 2020 (దీని ఇతర సర్క్యులర్స్ తేది 8 ఏప్రిల్, 2020 మరియు 13 ఏప్రిల్, 2020తో చదవగల) మరియు సెబీ సర్క్యులర్ తేది.12 మే, 2020ను అనుసరించి, ... 2019-20 కొరకు వార్షిక రిపోర్టు ...

3. వార్షిక రిపోర్టు 2019-20ను కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://softsolindia.com/investors/annual-reports/ పై, స్టాక్ ఎక్చేంజ్‌ల యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.comపై మరియు కెఫిన్ టెక్నాలజీస్ ... వెబ్‌సైట్: www.kfintech.com పై కూడా లభించును.

4. కటాఫ్ తేది 23 డిసెంబర్, 2020 ... 30వ ఏజిఎం యొక్క నోటీసులో ...

5. ... కటాఫ్ తేది. 23.12.2020 ... evoting@kfintech.com ...

6. ఇ-ఓటింగ్ వ్యవధి ప్రారంభం 26.12.2020న ఉ.09.00గం.ల నుండి మరియు 29.12.2020న సా.5.00గం.ల వరకు ముగియును ... 23.12.2020నాటికి ...

6. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని ప్రశ్నల విషయంలో, కెఫిన్ వెబ్‌సైట్: https://evoting.karvy.com/public/Faq.aspx వద్ద లభించు హెల్ప్& ఎఫ్ఎక్యూస్ సెక్షన్‌ను దర్శించండి లేదా సంప్రదించండి: ... టోల్ ఫ్రీ నెం.1800 3454 001 (టోల్ ఫ్రీ) ... evoting@kfintech.com కు అభ్యర్థను పంపించవచ్చును.

7. సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 42 మరియు కంపెనీ చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 ... 24.12.2020 నుండి 30.12.2020 వరకు (రెండు రోజులతోసహా) మూసివుంచును.

For SoftSol India Limited సం/- ఐశ్వర్యం లక్ష్మీ కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్, తేది: 30.11.2020

REIL

REIL ELECTRICALS INDIA LIMITED

CIN: U31909TG1973PLC015448, Registered off:- 8-2-409, Road No.6, Banjara Hills, Hyderabad-500034, Telangana, Email id : cs@reilinida.com

46వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 1 డిసెంబర్, 2020 ("నోటీసు")నాటి ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి")/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("ఓఎవిఎం") ద్వారా గురువారం, 24 డిసెంబర్, 2020న మ.12.00గం.లకు రెయిల్ ఎలక్ట్రికల్స్ ఇండియా లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క 46వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించబడును.

జనరల్ సర్క్యులర్ నెం.లు 14/2020 & 17/2020 తేది.8 ఏప్రిల్, 2020 మరియు 13 ఏప్రిల్, 2020 సంబంధిత (ఇకమీదట ఎంసిఏ సర్క్యులర్లుగా పేర్కొనబడును)తో చదవగల జనరల్ సర్క్యులర్ నెం.20/2020, తేది.5 మే, 2020తో చదవగల కంపెనీల చట్టం, 2013 (ది చట్టం) యొక్క సెక్షన్ 108 మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014ను అనుసరించి, ఆర్థిక సంవత్సరం 2019-20 కొరకు ఏజిఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిలుగల సభ్యులందరికీ పంపబడినవి. ఏజిఎం నోటీసు మరియు 2019-20 కొరకు వార్షిక రిపోర్టు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: www.evotingindia.com పై కూడా లభించును.

భౌతిక రూపంలో వాటాలను కలిగిన సభ్యులు మరియు వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని వారు కంపెనీతో కు కంపెనీకి cs@reilindia.com కు ఇమెయిల్ పంపించుటచే లేదా ఆర్‌టిఏ ఇమెయిల్ ఐడి: info@aarthi consultants.com వారికి అభ్యర్థన పంపించాలి. ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు వారి సంబంధిత డిపితో వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోవాలి.

ఇ-ఓటింగ్ వసతులు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్)చే కల్పించబడినవి. కంపెనీ యొక్క డిసిగ్నేటెడ్ డిపాజిటరీ. ఇ-ఓటింగ్ సూచనల కొరకు ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా సూచనలను సభ్యులు అనుసరించవచ్చును. ఇ-ఓటింగ్ గురించిన ప్రాథమిక వివరాలు దిగువ విధంగా కలవు:

1. ఇ-ఓటింగ్ వసతిని వినియోగించుటకు యూజర్ ఐడిలు & పాస్‌వర్డ్‌లు సభ్యులకు పంపబడినవి.
2. ఇ-ఓటింగ్ ప్రారంభ తేది మరియు సమయం: సోమవారం, 21 డిసెంబర్, 2020న ఉ.9.00గం.లకు (ఐఎస్‌టి)
3. ఇ-ఓటింగ్ ముగింపు తేది& సమయం: బుధవారం, 23 డిసెంబర్, 2020న సా.5.00గం.లకు.
4. కటాఫ్ తేది: బుధవారం, 16 డిసెంబర్, 2020
5. ఇ-ఓటింగ్ మోడ్యూల్ 23 డిసెంబర్, 2020న సా.5.00గం.ల వరకు తరువాత వెంటనే సిడిఎస్ఎల్‌చే డిసబుల్ చేయబడును.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా వీసి/ ఓఎవిఎం ద్వారా వాటాదారులకు ఏజిఎంకు హాజరగుటకు వసతి కల్పించబడును. వాటాదారులు వారిని రిమోట్ ఇ-ఓటింగ్ క్రెడెన్షియల్ ఉపయోగించుటచే షేర్‌హోల్డర్/ సభ్యుల లాగిన్ క్రింద https://www. evotingindia.com వద్ద పొందవచ్చును. కంపెనీ యొక్క ఇవిఎస్ఎన్ కలిగిన షేర్‌హోల్డర్/ సభ్యుల లాగిన్‌లో లభించు వీసి/ ఓఎవిఎం కొరకు లింక్ లభించును.

న్యాయ మరియు పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా శ్రీ సుభాష్ కిషన్ కంథ్రప్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీని కంపెనీ నియమించింది. స్క్రూటినైజర్ రిపోర్టుతోపాటుగా ఇ-ఓటింగ్ ఫలితం గురువారం, 24 డిసెంబర్, 2020న సా.5.00గం.లకు ప్రకటించబడును మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్‌పై ప్లేస్ చేయబడును.

ఇ-ఓటింగ్, వీసీ/ఓఎవిఎం ద్వారా ఓటును వినియోగించుటకు సంబంధించి ఏదేని ఇబ్బందులు లేదా ప్రశ్నల విషయంలో, సంప్రదించండి: శ్రీ రాకేష్ దల్వి, మేనేజర్-సిడిఎస్ఎల్, టోల్ ఫ్రీ నెంబరు 1800 200 5533 లేదా మెయిల్: helpdesk.evoting@cdslindia.com

for REIL Electricals India Limited సం/- భూపిందర్ సింగ్ సాహ్నీ మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్ తేది: 01-12-2020

షెడ్యూలు II

ఫారం బి

బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 12)

ఓం శక్తి రెనెర్జీస్ లిమిటెడ్ యొక్క నిలువదారులు శ్రద్ధవహించుట కొరకు

1.	కార్పొరేట్ డెటర్ యొక్క పేరు	ఓం శక్తి రెనెర్జీస్ లిమిటెడ్
2.	ఇన్‌కార్పొరేషన్ ఆఫ్ కార్పొరేట్ డెటర్ తేది	02-02-1995
3.	ఏదైతే కార్పొరేట్ డెటర్ క్రింది సంస్థ ఇన్‌కార్పొరేటెడ్/రిజిస్టర్డు	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటర్ యొక్క కార్పొరేట్ గుర్తింపు సంఖ్య/ పరిమిత లియబిలిటీ గుర్తింపు సంఖ్య	CIN No. U40109TG1995PLC019354
5.	కార్పొరేట్ డెటర్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేని)	ఇ.నం. 8-2-293/82/డిజెఎన్/2, రోడ్ నం.51, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500033. ఇ.నం.8-2-684/3/15, భవాని నగర్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
6.	ఇన్‌సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రక్రియ ముగింపు తేది	24-11-2020
7.	కార్పొరేట్ డెటర్ యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	25-11-2020 (30.11.2020న ఎన్‌సిఎల్‌టి వెబ్‌సైట్ పై ఆర్డర్ అప్‌లోడ్‌చేయబడినది)
8.	లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు, మరియు రిజిస్ట్రేషన్ నంబరు	చిలాలె రాజేశ్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
9.	బోర్డుతో రిజిస్టరైనట్లు లిక్విడేటర్ యొక్క చిరునామా& ఇమెయిల్	బి-421, వెస్టెర్న్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్.దర్గ, హైదరాబాద్ 500 008, తెలంగాణ. chilalerajesh@yahoo.co.in
10.	లిక్విడేటర్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించుటకు చిరునామా & ఇమెయిల్	బి-421, వెస్టెర్న్ ప్లాజా, ఓ.యు.కాలనీ, హెచ్.ఎస్.దర్గ, హైదరాబాద్ 500 008, తెలంగాణ. rajesh.c.irp@gmail.com
11.	క్లెయింలపు దాఖలుచేయుట కొరకు చివరి తేది	01-01-2021

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ హైదరాబాద్ బెంచ్ వారు 25.11.2020న మెసర్స్ ఓం శక్తి రెనెర్జీస్ లిమిటెడ్ యొక్క లిక్విడేషన్‌ను ప్రారంభించవలసిందిగా ఆదేశించారు.

మెసర్స్ ఓం శక్తి రెనెర్జీస్ లిమిటెడ్ యొక్క నిలువదారులను ఐటెం 10కి ఎదురుగా పేర్కొన్న చిరునామా వద్ద లిక్విడేటర్‌కు, 01.01.2021న లేదా ముందుగా, వారి క్లెయింలను రుజువులతో సమర్పించవలసిందిగా ఇందుమూలంగా కోరుచున్నారు.

ఫైనాన్షియల్ క్రెడిటర్స్ వారి క్లెయింలను రుజువులతో ఎలక్ట్రానిక్ విధానంలో మాత్రమే దాఖలుచేయవలెను. ఇతర నిలువదారులందరు వారి క్లెయింల రుజువులను స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో సమర్పించవచ్చును.

తప్పుడు లేదా తప్పుద్రోవపట్టించు క్లెయింలను దాఖలుచేయుట జరిమానాలకు బాధ్యులగుదురు.

తేది: 02.12.2020 ప్రదేశం: హైదరాబాద్ సం/- రాజేశ్ చిల్లాలె IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226 లిక్విడేటర్ ఓం శక్తి రెనెర్జీస్ లిమిటెడ్

Repco Home Finance

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

102, ఎంహెచ్‌ఆర్ హౌస్, నం.7-1-621/274, సంజీవ రెడ్డి నగర్, తెలంగాణ-500038.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.

దిగువ రుణగ్రహీత రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ శాఖ నుండి దిగువ పేర్కొన్న రుణాలను పొందియున్నారు. ...

1	2	3	4	5
నం.	శాఖ	రుణగ్రహీతలు& హామీదారులు	డిమాండ్ నోటీసు 13(2) ప్రకారం బకాయి	సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు
	Hyderabad Branch, A/C No. 1381870002234 dated 11-03-2016 for ₹ 22,00,000/-	శ్రీమతి అంబటి శోభా శ్రీనివాస్- రుణగ్రహీత భర్త అంబటి శ్రీనివాస్, ఇ.నం.9-21/3/2/బి, అశోక్ నగర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500 092 మరియు: జగదాంబ రైస్ డిపో, ప్లాట్ నం.66, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్ మండలం-500 082, శ్రీ అంబటి శ్రీనివాస్- సహ-రుణగ్రహీత తండ్రి అంబటి చంద్రయ్య, ఇ.నం.9-21/3/2/బి, అశోక్ నగర్ కాలనీ, బోడుప్పల్, హైదరాబాద్-500 092, శ్రీ ఇ. వెంకటాద్రి- హామీదారు తండ్రి ఇ. శంకరయ్య, ఇ.నం.3-5-106/ఎ, ఇందిరా నగర్, రామంతాపూర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500 013.	₹ 23,38,380/- from 11-12-2019 + Interest & Cost	రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పీర్జాదిగూడ గ్రామం& గ్రామపంచాయతీ వద్దగల 1176చ.అ.లతో 100చ.గ.లు లేదా 83.60చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.92లోని ప్లాట్ నం.32 పై అసంపూర్తి ఇంటి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి స్థలము, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.33.
	Hyderabad Branch, A/C No. 1381870002497 dated 05-12-2016 for ₹ 22,00,000/-	శ్రీ రోళ్ల కిశోర్- రుణగ్రహీత, తండ్రి రోళ్ల సూర్య చంద్ర రావు, ఫ్లాట్ నం.302, 3వ అంతస్తు, "స్వర్ణ రెసిడెన్సీ" మక్తా మహబూబ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-500 049. మరియు: ఎల్‌ఐజి-731, 2వ అంతస్తు, రోడ్ నం.5, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్-500 072, శ్రీ రోళ్ల సూర్య చంద్ర రావు-సహ-రుణగ్రహీత-1, తండ్రి రోళ్ల సుబ్బారావు, ఫ్లాట్ నం.302, 3వ అంతస్తు, "స్వర్ణ రెసిడెన్సీ" మక్తా మహబూబ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-500 049. మరియు: ఎల్‌ఐజి-731, 2వ అంతస్తు, రోడ్ నం.5, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్-500 072, శ్రీమతి రోళ్ల నాగ శిరోమణి-సహ-రుణగ్రహీత-2, భర్త రోళ్ల సూర్య చంద్ర రావు, ఫ్లాట్ నం.302, 3వ అంతస్తు, "స్వర్ణ రెసిడెన్సీ" మక్తా మహబూబ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా-500 049. మరియు: ఎల్‌ఐజి-731, 2వ అంతస్తు, రోడ్ నం.5, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్-500 072, శ్రీ డి. కిరణ్ కుమార్- హామీదారు తండ్రి ప్రసాదరావు దాసరి, ఎల్‌ఐజి-389, లేక్ వీవ్ ఎంక్లేవ్, మియాపూర్, హైదరాబాద్-500 072	₹ 22,44,821/- from 16-12-2019 + Interest & Cost	రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో శేరిలింగంపల్లి మండలం, మక్తా మహబూబ్‌పేట్ గ్రామం వద్దగల సర్వే నం.లు52/1 & 52/2లో 300చ.గ.లు లేదా 250.80చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.165 పై నిర్మించిన 50.00చ.గ.లు (300చ.గ.లకుగాను) విస్తీర్ణపు విడదీయలేనిస్థలభాగంతోపాటు 1000చ.అ.ల నిర్మిత ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు కార్‌పార్కింగ్‌తోసహా)తో "స్వర్ణ రెసిడెన్సీ" యొక్క మూడవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నం.302 మొత్తం మరియు ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, లిఫ్ట్, మెట్లు. స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.164, దక్షిణం: ప్లాట్ నం.166, తూర్పు: ప్లాట్ నం.150, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు.

పై చూపిన కారణాలరీత్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా మీ పూర్తి బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా మేము కోరుచున్నాము, విఫలం చెందిన ఎడల, పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ పై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుట జరుగుతుంది. ...

సం/-) అధీకృత అధికారి (SARFAESI చట్టం 2002), రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్ తేది: 23.12.2019